RNI NO:APTEL /2023/90201

రాజధాని వాయిస్

తెలుగు దినపత్రిక

web : www.rajadhanivoice.in rajadhanivoicedaily@gmail.com

రాజధాని వాయిస్ TELUGU DAILY

విలేఖరులు కావలెను

రాజధాని వాయిస్ తెలుగు దినపత్రికలో కోనసాగుటకు

గుంటూరు,పల్నాడు,జిల్లాలలో స్టాఫర్లు

నియోజకవర్గాలకు ఇంచార్జులు మరియు

మండలాల వారిగా విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించగలరు.

9030343195

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును


సంపుటి : 02 | సంచిక : 344 | 04 బుధవారం నవంబర్ 2026 | ఎడిటర్ : పాగళ్ల పూర్ణచంద్రరావు | పేజీలు : 4 | వెల : రూ.1/-

ప్రజా తీర్పే మా పాలనకు కొలమానం: చంద్రబాబు

- స్థానిక ఎన్నికల ఫలితాలు ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం
- సుపరిపాలనకు ప్రజలు మద్దతు పలుకుతున్నారు
- రాజకీయాల కంటే ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యం
- ఎన్నికల కంటే ప్రజల ప్రాణాలే ముఖ్యమని వెల్లడి



అమరావతి, రాజధాని వాయిస్: స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలే తమ ప్రభుత్వ పనితీరుకు ప్రజలు ఇచ్చిన తీర్పు అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. సుపరిపాలనను మెచ్చి ప్రజలు కూటమికి మద్దతుగా నిలుస్తున్నారని తెలిపారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చినప్పుడే వారి ఆశీస్సులు లభిస్తాయని పేర్కొన్నారు. మంచి రాజకీయాలు, మెరుగైన పాలన అందించడమే తన ప్రాధాన్యతని, రాజకీయాల కంటే ప్రజా సమస్యల పరిష్కారానికే పెద్దపీట వేస్తానని తేల్చిచెప్పారు. ప్రజల మనోభావాలు ఎన్నికల ఫలితాల్లో స్పష్టంగా ప్రతిబింబించాయని, కూటమిపై వారికున్న విశ్వసనీయతకు ఈ ఫలితాలే నిదర్శనమని వ్యాఖ్యానించారు. ప్రజల కోసం ప్రభుత్వం అనునిత్యం పనిచేస్తోందని, వారి అభిప్రాయాలకు అనుగుణంగా పాలన అందించేందుకు కృషి చేస్తున్నామని చంద్రబాబు తెలిపారు. స్థానిక ఎన్నికల ఫలితాలపై మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలు 75 నుంచి 90 శాతం వరకు ఆమోదించే పరిస్థితి ఉందని పేర్కొన్నారు. ప్రజలకు సేవలందించే క్రమంలో ఎక్కడైనా పొరపాట్లు, లోపాలు గుర్తిస్తే వాటిని సరిదిద్దుకుంటూ మరింత మెరుగైన పాలన అందిస్తామని చెప్పారు. చిన్నచిన్న సమస్యలను అధిగమించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేని పాలన అందించడమే లక్ష్యమన్నారు.రాజకీయాలకా? ప్రజా సమస్యల పరిష్కారానికా? ప్రాధాన్యత ఇస్తారన్న ప్రశ్నకు సమాధానంగా, తాను ఎప్పుడూ ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యత ఇస్తానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రజల అవసరాలను గుర్తించి వాటిని పరిష్కరించడమే ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారిలోనూ ప్రభుత్వంపై విమర్శలు చేసేవారు ఉంటారని, అలాంటి విమర్శలను పట్టించుకోకుండా ప్రజల కోసం పనిచేస్తూనే ఉంటామని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడం, వారి సమస్యలను పరిష్కరించడం ప్రభుత్వానికి అత్యంత ముఖ్యమని వివరించారు.ఎన్నికల కంటే ప్రజల ప్రాణాలకే తమ ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇస్తుందని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రజల కష్టాలు, బాధలను తొలగించి వారికి భరోసా కల్పించగలిగితే ఎన్నికల్లో ఫలితాలు వాటంతట అవే వస్తాయని తాను విశ్వసిస్తానని అన్నారు. ఏ విపత్తు వచ్చినా, ఏ సమస్య ఎదురైనా ప్రజల రక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవడమే ప్రభుత్వ బాధ్యతని పేర్కొన్నారు. ఎన్నికల ప్రయోజనాల కోసం కాకుండా ప్రజల సంక్షేమం, భద్రతను దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. రాజకీయ పార్టీలు, కులాలు, మతాలు, తమకు ఓటు వేసినవారు, వేయనివారు అనే తేడా లేకుండా రాష్ట్రంలోని ప్రజలందరికీ సేవలందించడమే ప్రభుత్వ ధర్మమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ప్రజలందరినీ సమానంగా చూస్తూ వారి ఆకాంక్షలకు అనుగుణంగా పాలన కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వానికి ప్రజలు ఇదే విధంగా ఆశీస్సులు అందించి సహకరించాలని కోరారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా పాలనను మరింత మెరుగుపరుస్తామని, ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా కొనసాగుతుందని చంద్రబాబు ఉద్ఘాటించారు.



కడప, రాజధాని వాయిస్: ఏపీలో జరిగిన పుర పోరులో కూటమి అభ్యర్థులు సత్తా చాటారు. జగన్ సొంత నియోజకవర్గం కడప జిల్లా పులివెందులలోనూ తెదేపా జెండా రెపరెపలాడింది. కూటమి మేయర్ అభ్యర్థులు.. తిరుపతిలో మన్నె శ్రీనివాస ప్రసాద్, చిత్తూరులో కఠారి హేమలత, గుంటూరులో కోవెలమూడి లక్ష్మీ అపర్ణ, మచిలీపట్నంలో షేక్ అబ్దుల్లా అబీదా, విశాఖలో ముక్కా శ్రావణి, ఏలూరులో రెడ్డి అప్పలనాయుడు, కర్నూలులో ప్రత్యూష, విజయనగరంలో అవనాపు భార్గవి, కడపలో మల్లి సువర్ణ ఘన విజయం సాధించారు. ఇప్పటి వరకు వెలువడిన ఫలితాల్లో నందికొట్కూరు మున్సిపాలిటీలో మాత్రమే వైకాపా గెలుపొందింది. ఆదోనిలో జనసేన రెబల్ స్వప్న విజయం సాధించారు. ప్రస్తుతం ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది.

కూటమి అభ్యర్థులు గెలుపొందిన మున్సిపాలిటీలు ఇవే..

తెదేపా: నర్సీపట్నం, పలాస-కాశీబుగ్గ, ఇచ్ఛాపురం, పెద్దాపురం, కొవ్వూరు, మండపేట, ఆకివీడు, పిఠాపురం, నూజివీడు, జగ్గయ్యపేట, జంగారెడ్డిగూడెం, ఉయ్యూరు, నందిగామ, జగ్గయ్యపేట, కొండపల్లి, గురజాల, దాచేపల్లి, పిడుగురాళ్ల, రేపల్లె, కనిగిరి, ఆత్మకూరు(నెల్లూరు), ఎమ్మిగనూరు, ఆళ్లగడ్డ, ఆత్మకూరు(నంద్యాల), కళ్యాణదుర్గం, తాడిపత్రి, గుత్తి, పెనుకొండ, కమలాపురం, రాజంపేట, ప్రొద్దుటూరు, బద్వేల్, మైదుకూరు, మదనపల్లి, పుంగనూరు, రాయచోటి, వెంకటగిరి, సూళ్లూరుపేట, పలమనేరు, కుప్పం, నగరి, పులివెందుల, బొబ్బిలి, మాచర్ల, బుచ్చిరెడ్డిపాలెం, కల్యాణదుర్గం, డోన్, హిందూపురం, రామచంద్రాపురం, వినుకొండ, మార్కాపురం, రాయదుర్గం, గుంతకల్, ధర్మవరం, ఏలేశ్వరం, చీమకుర్తి, అద్దంకి

జనసేన: గొల్లప్రోలు, తుని, సామర్లకోట, పిఠాపురం, ముమ్ముడివరం, అమలాపురం, నిడదవోలు, నర్సాపూర్, పెడన, తిరువూరు, తెనాలి, దర్శి, మడకశిర, పుట్టపర్తి, మడకశిర, పాలకొండ, పుత్తూరు

భాజపా: గూడూరు(కర్నూలు), ఎర్రగుంట్ల, ఎలమంచిలి,గిద్దలూరు

24 గంటలు దాటింది మోదీ జీ.. చర్చకు వస్తున్నారా?: రాహుల్ గాంధీ



విదేశీ శక్తులతో సంబంధాల అంశంపై తనతో బహిరంగ చర్చకు రావాలని ప్రధాని నరేంద్ర మోదీకి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సవాల్ విసిరిన విషయం తెలిసిందే. దీనిపై ఆయన తాజాగా 'ఎక్స్' వేదికగా మరో పోస్టు పెట్టారు. తాను సవాల్ విసిరి 24 గంటలు దాటిందన్నారు. వీలైనంత త్వరగా బహిరంగ చర్చకు రావాలని.. భయపడొద్దని వ్యాఖ్యానించారు. కావాలంటే.. ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భాగవత్‌ను మధ్యవర్తిగా పెట్టుకోవచ్చన్నారు."ప్రతిపక్షాన్ని దేశద్రోహి అని అన్నారు కదా. దీనిపై చర్చకు ఎక్కడికైనా వస్తాను. అసలు దేశద్రోహి ఎవరు? విదేశీ శక్తులతో ఎవరికి సంబంధాలు ఉన్నాయి? లాంటి విషయాలన్నీ తేలిపోతాయి. ఆర్థిక అంశాలు, అమెరికాతో ఒప్పందం ఎలా జరిగింది? ఎందుకు జరిగింది? క్యాబినెట్‌కు సమాచారం ఇవ్వకుండా ఒక్కరే ఎందుకు ఆ ఒప్పందం చేసుకున్నారు? అదానీ కేసును ఎందుకు మూసివేశారు? ఇలా అనేక అంశాలపై మాట్లాడదాం. నాపై ఎన్నో ఆరోపణలు చేస్తున్నారు. పరువు నష్టం దావాలు కూడా వేశారు. మరి.. విదేశీ సంబంధాల ఆరోపణలపై ఎటువంటి దావా వేయలేదేం? దాని గురించి కూడా చర్చిద్దాం. వాస్తవాలు బయటకు రానివ్వండి. దీపావళి శుభాకాంక్షలు మోదీ జీ" అని రాహుల్ పేర్కొన్నారు.రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలపై ప్రధాని మోదీ ఇటీవల పరోక్ష విమర్శలు చేశారు. "విదేశాల్లో రహస్యంగా కొందరిని కలుస్తున్నది ఎవరు? భారత్‌ను వ్యతిరేకిస్తున్న శక్తుల మద్దతు అందుకుంటున్న వ్యక్తి ఎవరు? మన శత్రువుల భాషలో మాట్లాడుతోంది ఎవరు?" అని ప్రశ్నించారు. ఈ ఆరోపణలను రాహుల్ తిప్పికొట్టారు. మోదీయే విదేశీ శక్తుల అండతో ప్రధాని పీఠాన్ని కాపాడుకుంటున్నారని ప్రత్యారోపణ చేశారు. ఈ అంశంపై తనతో బహిరంగ చర్చకు రావాలంటూ సవాల్ విసిరారు.

ఎన్నికలు కాదు.. సెలెక్షన్లు!

- మున్సిపల్ ఫలితాలపై జగన్ ఘాటు వ్యాఖ్యలు
- చంద్రబాబు, పోలీసులపై వ్యంగ్యాస్త్రాలు
- ప్రతి దశలోనూ అక్రమాలు జరిగాయంటూ ఆరోపణలు
- ఎన్నికల సంస్కరణలు అవసరమని వ్యాఖ్య



విజయవాడ, రాజధాని వాయిస్: : ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో అధికార కూటమి భారీ విజయం దిశగా దూసుకెళుతున్న నేపథ్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సామాజిక మాధ్యమ వేదికగా ఘాటుగా స్పందించారు. రాష్ట్రవ్యాప్తంగా వెలువడుతున్న ఫలితాలపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఎన్నికల ప్రక్రియ ఏకపక్షంగా సాగిందని ఆరోపించారు. ప్రజాస్వామ్యబద్ధంగా పోటీ జరిగే పరిస్థితులు కల్పించకుండా ఫలితాలను అధికార పక్షానికి అనుకూలంగా మలిచారని విమర్శించారు. ఇవి నిజమైన ఎన్నికలు కావని, కేవలం ఎంపిక ప్రక్రియగా మారిపోయాయని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ఎన్నికల నిర్వహణ తీరుపై ఆయన చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.చంద్రబాబు నాయకత్వంలోని అధికార కూటమి, పోలీసులు, రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ఉద్దేశించి జగన్ వ్యంగ్యంగా అభినందనలు తెలిపారు. ప్రతిపక్షానికి పోటీ చేసే అవకాశమే ఇవ్వకుండా ఎన్నికల్లో విజయం సాధించడం ఎలాగో నిరూపించినందుకు **- మిగతా 2లో..**

మరింత అంకిత భావంతో పనిచేస్తాం: లోకేశ్



అమరావతి, రాజధాని వాయిస్: పట్టణ, స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలపై రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ స్పందించారు. పట్టణ, నగర ప్రజలు ఇచ్చిన ఈ తీర్పును పెద్ద బాధ్యతగా భావిస్తు న్నట్లు చెప్పారు. ఈ గెలుపు కూటమి ప్రభుత్వ పాలనకు ప్రజలు ఇచ్చిన ఆశీర్వాదంగా భావిస్తున్నామన్నారు. మున్సిపల్ ఎన్నికలు ముగిశాయి.. ఇక అందరి దృష్టి ప్రజాసేవపైనే ఉండాలన్నారు. గెలిచిన నేతలంతా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని పిలుపునిచ్చారు. రాజకీయాలకు అతీతంగా ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ప్రజలు మనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే అసలైన బాధ్యత అని గెలిచిన నేతలకు పిలుపునిచ్చారు. ప్రజల ఆకాంక్షలకు అను గుణంగా మరింత అంకితభావంతో పనిచేస్తామని లోకేశ్ పేర్కొన్నారు.

ప్రజలు అందించిన అఖండ విజయాన్ని బాధ్యతగా స్వీకరించాలి

గుంటూరు నగర అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలి
విజయం సాధించిన మేయర్ అభ్యర్థి కోవెలమూడి లక్ష్మీ అపర్ణ, కార్పొరేటర్లకు కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని అభినందనలు
ప్రజా సంక్షేమం, మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేయాలి
కూటమి కార్పొరేటర్లంతా సమన్వయంతో పనిచేయాలి : పెమ్మసాని



గుంటూరు, రాజధాని వాయిస్:: గుంటూరు నగరపాలక సంస్థ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం బలపరిచిన మేయర్ అభ్యర్థితో పాటు కార్పొరేటర్ అభ్యర్థులకు అఖండ మెజారిటీ అందించి, ఘన విజయాన్ని కట్టబెట్టిన నగర ప్రజలకు కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు తమపై ఉంచిన విశ్వాసానికి అనుగుణంగా పనిచేస్తూ నగర అభివృద్ధికి అంకితభావంతో కృషి చేయాలని విజయం సాధించిన మేయర్ అభ్యర్థి కోవెలమూడి లక్ష్మీ అపర్ణతో పాటు కూటమి కార్పొరేటర్లకు సూచించారు. అక్టోబర్ ఒకటవ తేదీన జరిగిన స్థానిక ఎన్నికల కు సంబంధించిన ఫలితాలు నేడు ఎన్నికల అధికారులు విడుదల చేశారు. ఈ ఫలితాల ప్రకారం గుంటూరు నగరపాలక సంస్థ ఎన్నికల్లో భారీ మెజారిటీతో విజయం సాధించిన కూటమి అభ్యర్థులను ఈ సందర్భంగా పెమ్మసాని గారిని గెలిచిన అభ్యర్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు ఇచ్చిన ఈ విజయాన్ని కేవలం రాజకీయ విజయంగా కాకుండా, నగర అభివృద్ధి కోసం తమకు అప్పగించిన బాధ్యతగా భావించాలని పేర్కొన్నారు. **- మిగతా 2లో..**

భారీ వర్షాలతో ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉంది: ఏపీఎస్డీఎంఏ అలర్ట్

అమరావతి, రాజధాని వాయిస్: : దక్షిణ కోస్తాంధ్రపై ప్రభావం చూపుతున్న 'మురసు' తీవ్ర తుపాను కారణంగా రానున్న మూడు గంటల్లో పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసి, ఆకస్మిక వరదలు సంభవించే ప్రమాదం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) హెచ్చరించింది. లోతట్టు ప్రాంతాల ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని, సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని సూచించింది. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు ఇళ్లలోనే సురక్షితంగా ఉండాలని విజ్ఞప్తి చేసింది.ప్రస్తుతం 'మురసు' తీవ్ర తుపాను గడిచిన 6 గంటల్లో గంటకు 6 కిలోమీటర్ల వేగంతో కదులుతోంది. ఇది బాపట్లకు 40 కి.మీ, ఒంగోలుకు 50 కి.మీ, విజయవాడకు 90 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉంది. దీని ప్రభావంతో పోలవరం, కాకినాడ, ఎన్టీఆర్, కృష్ణా, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. అలాగే, మన్యం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కోనసీమ, ఏలూరుతో పాటు నెల్లూరు, కడప, నంద్యాల జిల్లాల్లోనూ అక్కడక్కడా మోస్తరు వర్షాలు పడతాయని అధికారులు తెలిపారు.ఈ నేపథ్యంలో ఎస్డీఎంఏ మేనేజింగ్ డైరెక్టర్, ఆర్టీజీఎస్ సీఈఓ ప్రఖర్ జైన్ కీలక సూచనలు జారీ చేశారు. "భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగిపొర్లే ప్రమాదం ఉంది. ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ వాటిని దాటే ప్రయత్నం చేయవద్దు. ఆకస్మిక వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలి" అని ఆయన స్పష్టం చేశారు.అయితే, 'మురసు' తుపాను క్రమంగా బలహీనపడి తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ తెలిపారు. ఈ రోజు రాత్రి నుంచి ఈదురుగాలుల తీవ్రత కూడా తగ్గుముఖం పడుతుందని అంచనా వేశారు. అయినప్పటికీ, అధికార యంత్రాంగం నుంచి హెచ్చరికలు తొలగించే వరకు ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

అచ్చెన్నాయుడు సమక్షంలో టీడీపీలోకి వైకాపా శ్రేణులు!

శ్రీకాకుళం,రాజధాని వాయిస్: కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై వైకాపా శ్రేణులు తెలుగుదేశం పార్టీలో చేరుతున్నాయని రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. నందిగాం మండలం కళ్లాడ పంచాయతీకి చెందిన వైకాపా నాయకులు, మహిళా కార్యకర్తలతో సహా 15 కుటుంబాలు మంగళవారం నిమ్మాడలోని తన క్యాంపు కార్యాలయంలో తెలుగుదేశం పార్టీలో చేరినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను గుర్తించి వారు పార్టీలోకి వచ్చినట్లు వివరించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి అచ్చెన్నాయుడు పసుపు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పల్లెల్లో రహదారుల నిర్మాణం, తాగునీటి సదుపాయాల కల్పనతో పాటు ఇతర మౌలిక వసతుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల రూపురేఖలు మార్చే లక్ష్యంతో చేపడుతున్న కార్యక్రమాలు ప్రజల్లో నమ్మకాన్ని పెంచుతున్నాయని తెలిపారు. ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను గుర్తించే పలువురు ఇతర పార్టీల నాయకులు కూడా తెలుగుదేశం వైపు వస్తున్నారని అన్నారు.పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలు సైతం తమ నిర్ణయానికి గల కారణాలను వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు వేగంగా సాగడం, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం చొరవ చూపడం తమను ఆకర్షించిందని తెలిపారు. రహదారులు, తాగునీరు వంటి ప్రాథమిక అవసరాలపై ప్రభుత్వం దృష్టి సారించడం వల్ల గ్రామీణ ప్రజలకు మేలు జరుగుతుందనే విశ్వాసంతో తెలుగుదేశం పార్టీలో చేరినట్లు స్పష్టం చేశారు.అచ్చెన్నాయుడు సమక్షంలో పార్టీలో చేరిన వారిలో పసుపురెడ్డి శ్యామ్‌సుందరరావు, లతమ్మ, తారమ్మ, సుభద్ర, త్రినాథరావు, గౌతమి,



భారతి, లక్ష్మి, ఉషారాణి, సుబ్బారావు, చంద్రమ్మ, కనకమ్మ, అరుణకుమారి, భాగ్యలక్ష్మి, భాగవతి తదితరులు ఉన్నారు. వీరితో పాటు కళ్లాడ పంచాయతీకి చెందిన పలువురు కార్యకర్తలు కూడా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మహిళా కార్యకర్తలు సైతం పెద్ద సంఖ్యలో చేరడం ఈ కార్యక్రమంలో ప్రత్యేకతగా నిలిచింది. నూతనంగా పార్టీలో చేరిన వారందరికీ అచ్చెన్నాయుడు హృదయపూర్వక స్వాగతం పలికారు. గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కళ్లాడ పంచాయతీకి చెందిన 15 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరడంతో నందిగాం మండలంలో పార్టీకి మరింత బలం చేకూరుతుందని స్థానిక నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

ప్రజలు అందించిన అఖండ విజయాన్ని బాధ్యతగా స్వీకరించాలి

ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగిస్తూ ప్రతి వార్డులో అభివృద్ధి పనులు జరిగేలా కృషి చేయాలని సూచించారు.ఎన్నికల్లో ప్రజలు చూపించిన ఆదరణ, విశ్వాసం ఎంతో విలువైనవని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పెమ్మసాని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రజా సంక్షేమం, తాగునీటి సరఫరా, పారిశుధ్యం, రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. నగరంలోని ప్రతి వార్డులో స్థానిక సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.కార్పొరేటర్‌గా ఎన్నికైన ప్రతి ఒక్కరూ తమ వార్డులకే పరిమితం కాకుండా మొత్తం నగర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని పనిచేయాలని హితవు పలికారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను నేరుగా తెలుసుకుని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా చొరవ చూపాలని సూచించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా కార్యాచరణ రూపొందించుకోవాలని పేర్కొన్నారు.కూటమి తరఫున విజయం సాధించిన కార్పొరేటర్లందరూ పరస్పర సమన్వయంతో, ఐకమత్యంతో పనిచేయాలని పెమ్మసాని స్పష్టం చేశారు. వ్యక్తిగత అభిప్రాయాలు, రాజకీయ విభేదాలకు తావివ్వకుండా ప్రజా ప్రయోజనాలే ప్రథమ ప్రాధాన్యతగా ముందుకు సాగాలని సూచించారు. మేయర్ అభ్యర్థి కోవెలమూడి లక్ష్మీ అపర్ణ నాయకత్వంలో కార్పొరేటర్లంతా సమష్టిగా పనిచేస్తూ, ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకుంటూ నగర అభివృద్ధికి బలమైన పునాదులు వేయాలని ఆకాంక్షించారు.గుంటూరు నగరాన్ని మరింత అభివృద్ధి చెందిన నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని పెమ్మసాని పేర్కొన్నారు. కేంద్ర, ఆంధ్ర ప్రభుత్వాల సహకారంతో నగరానికి అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని తెలిపారు.ప్రజలు అందించిన అఖండ విజయాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా స్వీకరించి, ప్రజల నమ్మకాన్ని అభివృద్ధి రూపంలో తిరిగి అందించాలని, గుంటూరు నగర ప్రగతికి కూటమి కార్పొరేటర్లంతా కలిసికట్టుగా పనిచేయాలని కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ పిలుపునిచ్చారు.

ఎన్నికలు కాదు.. సెలెక్షన్లు!

చంద్రబాబు బృందం, పోలీసులు, రాష్ట్ర ఎన్నికల సంఘానికి అభినందనలు అంటూ సామాజిక మాధ్యమంలో పేర్కొన్నారు. ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలకు సమాన అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉంటుందని, అయితే ఈ ఎన్నికల్లో ఆ పరిస్థితి కనిపించలేదన్నది ఆయన విమర్శల సారాంశం. అధికార పార్టీ బలాన్ని ఉపయోగించి ప్రతిపక్షాన్ని బలహీనపరిచిందని పరోక్షంగా ఆరోపించారు.నామినేషన్ల దాఖలు నుంచి ఓట్ల లెక్కింపు వరకు ప్రతి దశలోనూ అధికార పక్షం జోక్యం చేసుకుందని జగన్ ఆరోపించారు. నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణలు, పోలింగ్ ఏజెంట్ల నియామకం, పోలింగ్ నిర్వహణ, ఓటింగ్ శాతం వెల్లడించడం, చివరకు ఓట్ల లెక్కింపు ప్రక్రియ వరకు అన్ని అంశాలను అధికార పార్టీ తనకు అనుకూలంగా మార్చుకుందని విమర్శించారు. ప్రతిపక్ష అభ్యర్థులు స్వేచ్ఛగా పోటీ చేసే అవకాశాలను అడ్డుకున్నారని, ప్రజలు తమ ఓటు ద్వారా ఎన్నుకోవాల్సిన ప్రతినిధులను అధికార పక్షమే ముందుగానే ఎంపిక చేసుకున్నట్లుగా వ్యవహరించిందని ఎద్దేవా చేశారు. ఈ ఆరోపణలతో ఎన్నికల నిర్వహణ పారదర్శకతపై ప్రశ్నలు లేవనెత్తారు.దేశంలో ఎన్నికల వ్యవస్థలో సమూల మార్పులు, సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందని జగన్ అభిప్రాయపడ్డారు. ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా సాగాలంటే స్వతంత్ర సంస్థల పాత్ర మరింత బలోపేతం కావాలని, అన్ని పార్టీలకు సమాన అవకాశాలు ఉండాలని ఆయన వ్యాఖ్యల ద్వారా స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటరు నిర్ణయమే అంతిమమని, ఆ నిర్ణయం స్వేచ్ఛగా వెలువడేలా ఎన్నికల నిర్వహణ ఉండాలని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే ఎన్నికల ప్రక్రియపై జగన్ చేసిన ఆరోపణలకు సంబంధించి అధికార పక్షం, ఎన్నికల సంఘం స్పందన ఈ ప్రకటనలో ప్రస్తావించబడలేదు.మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా వెలువడుతున్న మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీ కూటమి ఆధిక్యం కొనసాగిస్తోంది. పలు పట్టణాల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధిస్తుండగా, అనేక ప్రాంతాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఓటమిని ఎదుర్కొంటున్నారు. ఈ రాజకీయ పరిణామాల మధ్య జగన్ చేసిన వ్యాఖ్యలు ఎన్నికల ఫలితాల చర్చకు మరింత రాజకీయ వేడిని జోడించాయి. అధికార కూటమి విజయాన్ని ప్రజల తీర్పుగా అభివర్ణిస్తుండగా, ఎన్నికల నిర్వహణలో అక్రమాలు జరిగాయన్న ప్రతిపక్ష ఆరోపణలు రాజకీయ వాతావరణాన్ని మరింత వేడెక్కిస్తున్నాయి.

నగరి, పుత్తూరులో పలు వార్డులు గెలుచుకున్న వైసీపీ.. కూటమిపై రోజా ఫైర్

నగరి, రాజధాని వాయిస్: నగరి, పుత్తూరు మున్సిపాలిటీల్లో జరిగిన ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులు పలు వార్డుల్లో విజయం సాధించారు. నగరి మున్సిపాలిటీ పరిధిలో 7 వార్డులను వైసీపీ కైవసం చేసుకోగా, పుత్తూరులో 4 వార్డుల్లో ఆ పార్టీ అభ్యర్థులు గెలుపొందారు. నగరిలో 3, 15, 18, 23, 26, 28, 38 వార్డులతో పాటు, పుత్తూరులో 4, 27, 29, 36 వార్డుల్లో వైసీపీ అభ్యర్థులు జయకేతనం ఎగురవేశారు.ఈ సందర్భంగా గెలుపొందిన అభ్యర్థులు మాజీ మంత్రి రోజాను కలిశారు. ఈ సందర్భంగా విజేతలను రోజా అభినందించారు. అనంతరం రోజా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఎన్నికల నామినేషన్ల సమయంలో రౌడీయిజం, గూండాయిజంతో తమ పార్టీ అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేశారని ఆమె ఆరోపించారు. మూడు పార్టీలు కలిసి వైసీపీపై పోటీ చేశాయని, అయినప్పటికీ తమ అభ్యర్థులు భారీ మెజార్టీలతో గెలవడం సంతోషంగా ఉందని అన్నారు.రాష్ట్రంలో ప్రస్తుతం రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోందని రోజా మండిపడ్డారు. పోలీసులు, అధికారులను అడ్డుపెట్టుకుని కూటమి ప్రభుత్వం విజయాలు సాధించిందని విమర్శించారు. ఇన్ని ఇబ్బందులు పెట్టినా వైసీపీ ఓటు బ్యాంకు చెక్కుచెదరలేదని ఆమె స్పష్టం చేశారు. 2029 ఎన్నికల్లో రౌడీ రాజకీయాలకు ప్రజలు ఓటుతోనే సమాధానం చెబుతారని, కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పడం ఖాయమని రోజా ధీమా వ్యక్తం చేశారు.

ఏపీ లిక్కర్ స్కామ్‌లో అంబటికి ఈడీ సమన్లు.. విచారణకు హాజరుకావాలని ఆదేశం



గుంటూరు, రాజధాని వాయిస్: వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబుకు ఎన్‌ఫోర్స్‌మె ంట్ డైరెక్టరేట్ (ఈడీ) నోటీసులు జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్ మద్యం రవాణా టెండర్ల కుంభకోణ ంలో మనీలాండరింగ్ ఆరోపణలపై విచారణ నిమిత్తం హైదరాబాద్‌లోని తమ కార్యాలయంలో హాజరు కావాలని ఆదేశించింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో మద్యం రవాణా టెండర్ల విధానాన్ని మార్చడం ద్వారా భారీగా అక్రమాలు జరిగాయని, దీనివల్ల ప్రభుత్వ ఖజానాకు సుమారు రూ. 200 కోట్లకు పైగా నష్టం వాటిల్లిందని ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంపై రాష్ట్ర సీఐడీ నమోదు చేసిన కేసు ఆధారంగా ఈడీ మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు చేపట్టింది. ఈ క్రమంలోనే అంబటి రాంబాబుకు నోటీసులు పంపింది.అయితే, తనకు ఇటీవల గుండెకు స్టెంట్లు వేశారని, ఆరోగ్యం కుదుటపడ్డాక విచారణకు తప్పక హాజరవుతానని అంబటి గతంలో ఈడీకి సమాచారం ఇచ్చారు. ఈడీ నోటీసుల వెనుక రాజకీయ కక్ష సాధింపు ఉందని ఆయన ఆరోపిస్తున్నారు. తనను బెదిరించాలని చూస్తున్నారని, అయితే తాను భయపడబోనని ఆయన స్పష్టం చేశారు. ఈ కేసులో అంబటి అనుచరులుగా భావిస్తున్న మర్రి సుబ్బారెడ్డి, రాయపాటి పురుషోత్తంలను ఈడీ ఇప్పటికే సుదీర్ఘంగా విచారించింది.విచారణకు హాజరయ్యేటప్పుడు పాన్ కార్డ్, ఆధార్, పాస్‌పోర్ట్‌తో పాటు 2019 నుంచి కుటుంబ సభ్యుల పేరిట ఉన్న కంపెనీలు, బ్యాంకు ఖాతాల వివరాలను తీసుకురా వాలని ఈడీ తన నోటీసుల్లో పేర్కొంది. ఈడీ ఆదేశాలతో ఈ కేసులో తదుపరి ఏం జరగనుందనే విషయంపై ఆసక్తి నెలకొంది.

పులివెందులలో వైసీపీ పోలింగ్ ఏజెంట్లను తరిమికొట్టారు: సతీశ్ కుమార్ రెడ్డి



పులివెందుల, రాజధాని వాయిస్:: ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్... ముఖ్యంగా పులివెందులలో, తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. అధికార కూటమి ప్రభుత్వం రిగ్గింగ్, దౌర్జన్యాలకు పాల్పడి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని వైసీపీ తీవ్ర ఆరోపణలు చేసింది. పులివెందుల మున్సిపాలిటీ ఎన్నికల్లో పూర్తిస్థాయిలో రీపోలింగ్ నిర్వహించాలని డిమాండ్ చేసింది.ఈ అంశంపై వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్‌కుమార్‌రెడ్డి ఓ టీవీ ఛానల్ డిబేట్‌లో మాట్లాడుతూ అధికార కూటమిపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. పులివెందులలో తమ పార్టీ ఏజెంట్లను సుమారు 70 పోలింగ్ బూత్‌ల నుంచి తరిమికొట్టి యథేచ్ఛగా రిగ్గింగ్ చేశారని ఆయన ఆరోపించారు. ఎన్నికల సరళిని కవర్ చేయడానికి వెళ్లిన 'ఇండియా టుడే' జర్నలిస్టులు అబ్దుల్ బషీర్, వీడియో జర్నలిస్ట్ విజయ్‌పై అధికార పార్టీ వర్గాలు దాడి చేసి కెమెరాను ధ్వంసం చేశాయని ఆయన మండిపడ్డారు.పులివెందులలో టీడీపీ గూండాల దాడిన తీవ్రంగా ఖండిస్తున్నానని సతీశ్ రెడ్డి చెప్పారు. స్థానిక ఎన్నికల ప్రక్రియ మొదలైనప్పటి నుంచి వైసీపీపై కూటమి ప్రభుత్వం అత్యంత దారుణంగా వ్యవహరించిందని మండిపడ్డారు. పులివెందులలో 80 పోలింగ్ బూత్‌లు ఉంటే... 70 బూత్‌ల నుంచి వైసీపీ ఏజెంట్లను తన్ని తరిమేశారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని అన్నారు. ఎన్నికల సంఘం, ప్రభుత్వం ఏకమై ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని మండిపడ్డారు. చివరకు తమ పార్టీ అధినేత జగన్ ను కూడా ఇబ్బంది పెడుతున్నారని సతీశ్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో ఇది అత్యంత ప్రమాదకరమని చెప్పారు.

నాడు ఈవీఎంలను తప్పుబట్టావు.. నేడు బ్యాలెట్‌నూ తప్పుబడతావా జగన్?

అమరావతి, రాజధాని వాయిస్: నాడు ఈవీఎంలపై నిందలు వేసి బ్యాలెట్ విధానాన్ని కోరిన జగన్ మోహన్ రెడ్డి, నేడు బ్యాలెట్ పద్ధతిలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కూటమి విజయం సాధించడంతో ఎన్నికల నిర్వహణను తప్పుబట్టడం విడ్డూరంగా ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మండిపడ్డారు. 2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం 93% విజయాన్ని నమోదు చేస్తే, నేడు స్థానిక సంస్థల ఎన్నికల్లో 100% విజయం సాధించడం జగన్‌కు మింగుడుపడటం లేదని, అందుకనే సిగ్గులేకుండా కూటమి ప్రభుత్వంపై దిగజారుడు విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు.2019లో వైసీపీ 151 అసెంబ్లీ స్థానాలు గెలిచినప్పుడు ఈవీఎంలపై రాని అనుమానాలు, 2024లో కూటమి 164 స్థానాలు గెలవగానే ఎందుకు వచ్చాయని నిలదీశారు. ఈవీఎంలపై సందేహాలు వ్యక్తం చేసిన జగన్, ఇప్పుడు బ్యాలెట్ ఎన్నికల్లోనూ అక్రమాలు జరిగాయంటూ ఎన్నికల సంఘం, పోలీసులపై నిందలు వేస్తున్నారని విమర్శించారు. ఓటమికి కారణాలు విశ్లేషించుకోకుండా ఎన్నికల వ్యవస్థలను తప్పుబట్టడం మానుకోవాలని హితవు పలికారు. నామినేషన్ల నుంచి కౌంటింగ్ వరకు ఎన్నికలను హైజాక్ చేశారంటున్న జగన్, తన వ్యాఖ్యలకు ఆధారాలు బయటపెట్టాలని మంత్రి సవాల్ చేశారు. నామినేషన్లను ఎవరు అడ్డుకున్నారు? పోలింగ్ ఏజెంట్లను ఎక్కడ బయటకు పంపించారు? ఓటింగ్ శాతాన్ని ఏ కేంద్రంలో మార్చారు? కౌంటింగ్‌లో ఎక్కడ అక్రమాలు జరిగాయి? అంటూ సూటిగా ప్రశ్నించారు. నిర్దిష్ట ఆధారాలుంటే ఎన్నికల సంఘానికి సమర్పించి విచారణ కోరాలని, ఆధారాలు లేకుండా వ్యవస్థలపై విమర్శలు చేయడం సరికాదన్నారు.ఎజగన్ సొంత నియోజకవర్గం పులివెందులలోనూ కూటమి విజయం సాధించడంపై మంత్రి స్పందిస్తూ, ఈ ఫలితాలు జగన్ ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరాన్ని తెలియజేస్తున్నాయని వ్యాఖ్యానించారు. మాజీ ముఖ్యమంత్రిగా ఉండి చొక్కా మడతపెట్టి 'ఎవరొస్తారో రండి' అంటూ మాట్లాడటం ద్వారా ప్రజలకు ఏం సంకేతాలు ఇచ్చారని ప్రశ్నించారు. రాజకీయాల్లో రౌడీయిజం, బెదిరింపులు, ప్రత్యర్థులపై దాడులకు తావులేదని, అధికారులు, పోలీసులు, ఎన్నికల సంఘాన్ని గౌరవించడం ప్రతి నాయకుడి బాధ్యతని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమర్థ నాయకత్వం, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రజాసేవ, ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు



ప్రజల్లో ఆదరణ లభిస్తోందని మంత్రి పేర్కొన్నారు. సంక్షేమ పథకాల అమలు, ప్రజాసమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. జగన్ ఇకనైనా తన రాజకీయ వైఖరి మార్చుకుని ప్రజల సంక్షేమంపై దృష్టి సారించాలని సూచించారు. ప్రజల విశ్వాసం పొందాలంటే బెదిరింపులు కాదని, బాధ్యతాయుతమైన రాజకీయాలు అవసరమని స్పష్టం చేశారు.

జగన్ పాలనను జనం మర్చిపోలేదు.. ఈవీఎం అయినా, బ్యాలెట్ అయినా తీర్పు కూటమికే: పల్లా శ్రీనివాసరావు

మంగళగిరి, రాజధాని వాయిస్: పురపాలక ఎన్నికల్లో ఎన్డీయే కూటమి చారిత్రక విజయం దిశగా దూసుకుపోతోంది. దాదాపు 95 శాతం స్థానాలను కైవసం చేసుకుని, ప్రభుత్వంపై ప్రజలకున్న అచంచల విశ్వాసాన్ని మరోసారి నిరూపించుకుంది. ఈ అపూర్వ విజయంపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలనకు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ప్రజలు తమ ఓటు ద్వారా సంపూర్ణ ఆమోదముద్ర వేశారని ఆయన పేర్కొన్నారు. మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ విజయం కూటమి కార్యకర్తల అహర్నిశల శ్రమకు, ప్రజలు తమపై ఉంచిన నమ్మకానికి దక్కిన గుర్తింపు అని అన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు పరిపాలనా దక్షత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నిబద్ధత, యువనేత నారా లోకేశ్ దార్శనికతతో పాటు రాష్ట్ర బీజేపీ నాయకత్వంపై ప్రజలకున్న తిరుగులేని విశ్వాసానికి ఈ ఫలితాలే ప్రత్యక్ష తార్కాణమని పల్లా శ్రీనివాసరావు అన్నారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీల మధ్య ఉన్న పటిష్టమైన ఐక్యతకు, రాష్ట్ర ప్రగతికి కేంద్రం అందిస్తున్న సహకారానికి ప్రజలు జై కొట్టారన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీల జెండాలను భుజాన మోసి, గెలుపు కోసం అలుపెరగకుండా పనిచేసిన ప్రతి కార్యకర్తకు ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రజల ఆశీస్సులతో గెలుపొందిన అభ్యర్థులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. జగన్ విధ్వంస పాలనను ప్రజలు ఇంకా మర్చిపోలేదు జగన్ సాగించిన ఐదేళ్ల విధ్వంస పాలనను రాష్ట్ర ప్రజలు ఇంకా మర్చిపోలేదనడానికి ఈ ఫలితాలే నిదర్శనమని పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన తీర్పునే పురపాలక ఎన్నికల్లోనూ ప్రజలు పునరావృతం చేశారని, వైసీపీ పాలన పట్ల ప్రజల్లో ఆగ్రహం ఏమాత్రం తగ్గలేదని అన్నారు. ఇప్పటికైనా ఆ 'గొడ్డలి పార్టీ' తమ తప్పుడు, విష ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు. ఎన్నికలు జరగకుండా అడ్డుకునేందుకు వైసీపీ నేతలు ఏకంగా 62 పిటిషన్లను కోర్టుల్లో దాఖలు చేసి అడ్డంకులు సృష్టించారని ఆరోపించారు. "ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తూ, ఎక్కడో ఏదో జరిగిపోయిందంటూ ఫేక్ ప్రచారాలతో ప్రజలను భయపెట్టాలని చూశారు. కానీ, ప్రజలు చాలా విజ్ఞులు. ఎవరు రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారో, ఎవరు మోసం చేస్తున్నారో వారికి పూర్తి స్పష్టత ఉంది. అందుకే వైసీపీని మరోసారి చిత్తుచిత్తుగా ఓడించారు" అని పల్లా పేర్కొన్నారు.బ్యాలెట్ అయినా.. ఈవీఎం అయినా.. తీర్పు ఒక్కటే ఈ ఎన్నికలు బ్యాలెట్ పద్ధతిలో జరిగినా కూటమి



పార్టీలకే ప్రజలు పట్టం కట్టారని, దీన్నిబట్టి ఈవీఎం అయినా, బ్యాలెట్ పేపర్ అయినా ప్రజల నమ్మకం కూటమిపైనే ఉందని నిరూపితమైందని పల్లా తెలిపారు. పులివెందుల, పుంగనూరు వంటి ప్రాంతాల్లో వైసీపీ సృష్టించిన ఘర్షణలు మినహా రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని వివరించారు. ఈ అద్భుత విజయం క్షేత్రస్థాయిలో శ్రమించిన కూటమి కార్యకర్తల కష్టానికి దక్కిన ఫలితమని, పార్టీల జెండాలు మోసి పోరాడిన ప్రతి కార్యకర్తకు సెల్యూట్ చేస్తున్నానని అన్నారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై పోలీసుల నిఘా!



అనకాపల్లి, రాజధాని వాయిస్: రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ అప్రమత్తమైంది. ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో జరిగేలా ముందస్తు చర్యల్లో భాగంగా అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ పి.వి.వి. నరసింహారావు మంగళవారం క్షేత్రస్థాయిలో పర్యటించారు. సబ్ డివిజన్ పరిధిలో అత్యంత సమస్యాత్మక ప్రాంతాలుగా గుర్తించిన మాకవరం, తుమ్మపాల గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సంబంధిత పోలీసు అధికారులతో కలిసి పరిశీలించారు. ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా భద్రతా ఏర్పాట్లు ఉండాలని అధికారులకు సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలను డీఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు. ఎన్నికల సమయంలో చేపట్టాల్సిన పోలీసు బందోబస్తు, నిఘా కెమెరాల ఏర్పాటు, ప్రవేశ మార్గాలు, బయటకు వెళ్లే మార్గాలు, ఇతర భద్రతా ప్రమాణాలను సమీక్షించారు. ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలింగ్ కేంద్రాలకు చేరుకుని తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ఏర్పాట్లు ఉండాలని సూచించారు. అవసరమైన ప్రాంతాల్లో అదనపు భద్రతా చర్యలు చేపట్టేందుకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు.సమస్యాత్మక గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు నిఘా వ్యవస్థను పటిష్ఠం చేయాలని డీఎస్పీ స్పష్టం చేశారు. రౌడీషీటర్లు, గతంలో ఎన్నికలకు సంబంధించిన కేసుల్లో ఉన్న వ్యక్తుల కదలికలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని ఆదేశించారు. గ్రామాల్లో పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ అనుమానాస్పద కార్యకలాపాలపై తక్షణమే స్పందించాలని సూచించారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నాలను ప్రారంభ దశలోనే గుర్తించి అడ్డుకోవాలని పోలీసు సిబ్బందికి తెలిపారు.ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు, బెదిరింపులకు, భయభ్రాంతులకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటు వేసే వాతావరణం కల్పించడమే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని డీఎస్పీ పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామ ప్రజలు ఎన్నికల నియమావళిని గౌరవించాలని, ఓటర్లను ప్రభావితం చేసే అక్రమ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా అక్రమ కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ఈ తనిఖీల్లో అనకాపల్లి పట్టణ ఎస్సై భాస్కరరావు, గ్రామీణ ఎస్సై రవికుమార్, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఎన్నికల నిర్వహణలో భద్రతా పరమైన సమస్యలు తలెత్తకుండా గ్రామాల వారీగా పరిస్థితులను పరిశీలిస్తూ అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించి, ఓటర్లకు భరోసా కల్పించేలా బందోబస్తు నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

తెనాలి ఓట్ల లెక్కింపు ప్రక్రియను పర్యవేక్షించిన జాయింట్ కలెక్టర్



గుంటూరు,రాజధాని వాయిస్:: తెనాలి మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను జిల్లా జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ పర్యవేక్షించారు. తెనాలిలోని వీఎస్ఆర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని ఆయన సందర్శించి లెక్కింపు నిర్వహణ తీరును పరిశీలించారు. ఎన్నికల ప్రక్రియలో కీలకమైన ఓట్ల లెక్కింపు ఎలాంటి అవాంతరాలు లేకుండా సాగేందుకు అధికారులు చేపట్టిన ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో అందుబాటులో ఉన్న సదుపాయాలు, లెక్కింపు నిర్వహణకు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు.కౌంటింగ్ కేంద్రంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా సాగుతున్న తీరును జాయింట్ కలెక్టర్ గమనించారు. ఎన్నికల అధికారులు చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించి, లెక్కింపు విధానం పకడ్బందీగా కొనసాగుతోందా అనే అంశంపై వివరాలు తెలుసుకున్నారు. ఓట్ల లెక్కింపులో పారదర్శకత, క్రమబద్ధత పాటించేలా అధికారులు తీసుకున్న చర్యలను సమీక్షించారు. లెక్కింపు కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది పనితీరును కూడా ఆయన పరిశీలించారు. ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా ప్రక్రియ కొనసాగుతోందని అధికారులు వివరించారు. ఓట్ల లెక్కింపునకు సంబంధించి అవసరమైన ఏర్పాట్లు ముందుగానే చేపట్టడంతో ప్రక్రియ ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగుతోందని తెలిపారు. కేంద్రంలో నిర్వహణ తీరుపై జాయింట్ కలెక్టర్ ఆరా తీశారు.ఈ సందర్భంగా కౌంటింగ్ కేంద్రంలో చేపట్టిన ఏర్పాట్లు, ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా కొనసాగుతున్న తీరుపై అశుతోష్ శ్రీవాస్తవ సంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా ప్రతి అంశాన్ని జాగ్రత్తగా పర్యవేక్షించడం ముఖ్యమని, లెక్కింపు ప్రక్రియలో క్రమశిక్షణ పాటించాలని అధికారులకు సూచించారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిబంధనల ప్రకారం ప్రక్రియను కొనసాగించాల్సిన అవసరాన్ని వివరించారు. తెనాలి వీఎస్ఆర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రంలో జాయింట్ కలెక్టర్ పర్యటనతో ఓట్ల లెక్కింపు ఏర్పాట్లను ఉన్నతాధికారులు స్వయంగా పరిశీలించినట్లయింది. మొత్తం ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా సాగేందుకు అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. ఎన్నికల లెక్కింపు నిర్వహణపై జాయింట్ కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేయడం విశేషంగా నిలిచింది.

మురసు తుపానుపై సామర్లకోటలో పర్యవేక్షణ



సామర్లకోట, రాజధాని వాయిస్:: మురసు తుపాను నేపథ్యం లో సామర్లకోట పట్టణంలో నెలకొన్న పరిస్థితులను పెద్దాపురం శాసనసభ్యుడు నిమ్మకాయల చినరాజప్ప పర్యవేక్షించారు. కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు నిమ్మకాయల రంగనాగ్‌తో కలిసి పట్టణంలోని పరిస్థితులను పరిశీలించారు. తుపాను ప్రభావం నేపథ్యంలో స్థానికంగా నెలకొన్న పరిస్థితులపై దృష్టి సారిస్తూ పర్యటన చేపట్టారు. తుపాను కారణంగా ప్రజలకు ఎదురయ్యే ఇబ్బందులు, పట్టణంలో పరిస్థితులపై వారు ఆరా తీశారు. వాతావరణ మార్పుల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని గుర్తుచేస్తూ స్థానిక పరిస్థితులను పరిశీలించారు. తుపాను ప్రభావం ఏ మేరకు ఉందనే అంశంపై వివరాలు తెలుసుకునేందుకు పర్యవేక్షణ చేపట్టారు.పెద్దాపురం నియోజకవర్గ పరిధిలోని సామర్లకోట పట్టణంలో తుపాను పరిస్థితులపై ప్రజా ప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించారు. తుపాను నేపథ్యంలో ప్రజల భద్రత, సాధారణ జనజీవనంపై ప్రభావం పడకుండా పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనించాల్సిన అవసరం ఉందని ఈ పర్యటన ద్వారా స్పష్టం చేశారు.కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు నిమ్మకాయల రంగనాగ్ కూడా ఎమ్మెల్యే చినరాజప్పతో కలిసి పర్యవేక్షణలో పాల్గొన్నారు. ఇద్దరూ కలిసి పట్టణంలోని పరిస్థితులను పరిశీలిస్తూ తుపాను ప్రభావానికి సంబంధించిన అంశాలపై దృష్టి పెట్టారు. నియోజకవర్గంలో పరిస్థితులను తెలుసుకుంటూ అప్రమత్తంగా వ్యవహరించేందుకు ఈ పర్యటన చేపట్టారు. మురసు తుపాను నేపథ్యంలో సామర్లకోటలో పరిస్థితులపై ప్రజాప్రతినిధులు పర్యవేక్షణ కొనసాగించారు. అయితే తుపాను ప్రభావంతో జరిగిన నష్టం, తీసుకున్న ప్రత్యేక సహాయక చర్యలు, అధికారులకు ఇచ్చిన ఆదేశాలకు సంబంధించిన వివరాలు అందుబాటులో లేవు. తదుపరి పరిస్థితులను బట్టి అవసరమైన చర్యలు చేపట్టాల్సిన బాధ్యత సంబంధిత యంత్రాంగంపై ఉంది.

వర్షంలోనూ తగ్గని కూటమి ప్రచార జోరు!



కృష్ణా, రాజధాని వాయిస్: జోరుగా కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా నందివాడ మండలంలో కూటమి శ్రేణులు ఎన్నికల ప్రచారాన్ని ఉత్సాహంగా నిర్వహించాయి. స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మండలంలోని రుద్రపాక, గోపాలపురం, గొంగళ్లమూడి, పోలుకొండ, నందివాడ గ్రామాల్లో పర్యటించారు. కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి బైక్ ర్యాలీల్లో పాల్గొన్నారు. వర్షం కురుస్తున్నప్పటికీ ఆయా గ్రామాల్లో ప్రజలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ప్రచార కార్యక్రమాల్లో కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎన్నికల ప్రచారానికి ముగింపు పలికారు. ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే తమ బలమని వెనిగండ్ల రాము పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు మద్దతుగా నిలవాలని కోరారు. ప్రభుత్వ పనితీరును ప్రజలు గమనిస్తున్నారని, అభివృద్ధి కోసం పనిచేసే నాయకులనే ఎన్నుకోవాలనే అభిప్రాయం గ్రామాల్లో వ్యక్తమవుతోందని అన్నారు.పని చేయని నాయకులు తమకు ఎందుకని ప్రజలే ప్రశ్నిస్తున్నారని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. గతంలో అరాచకాలు, దోపిడీ రాజకీయాలకు పాల్పడిన వైకాపాకు ఈ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని పలుచోట్ల ఆ పార్టీ అభ్యర్థులకు కనీసం డిపాజిట్లు కూడా దక్కవని అన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే నాయకత్వానికి ఓటు వేయాలని, గ్రామాల అభివృద్ధికి కృషి చేసే అభ్యర్థులను ఆదరించాలని ఓటర్లను కోరారు. నవంబర్ 5న జరగనున్న పోలింగ్‌లో ప్రతి ఒక్కరూ ఆత్మసాక్షిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని వెనిగండ్ల రాము పిలుపునిచ్చారు. నందివాడ మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యుడి అభ్యర్థి దుద్ల రాజ ప్రదీప్‌కుమార్‌తో పాటు కూటమి తరఫున పోటీ చేస్తున్న మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యుల అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనదని, ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా తమ అభీష్టం మేరకు ఓటు వేయాలని సూచించారు.ఎన్నికలు ముగిసిన అనంతరం రాజకీయ విభేదాలను పక్కనపెట్టి గ్రామాల అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఎమ్మెల్యే కోరారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు సమష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ప్రచారంలో పాల్గొన్న కూటమి నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఐదు గ్రామాల్లో నిర్వహించిన ప్రచార కార్యక్రమాలతో నందివాడ మండలంలో ఎన్నికల సందడి నెలకొంది.

పునరావాస కేంద్రాల్లో బాధితులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

పొన్నూరులో పునరావాస కేంద్రాన్ని పరిశీలించిన జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ

గుంటూరు, రాజధాని వాయిస్: గుంటూరు జిల్లా పొన్నూరులో మురసు తుఫాను ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. దీంతో ఆయా ప్రాంతాల ప్రజలను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం కల్పించారు.ఈ నేపథ్యంలో పొన్నూరులోని పునరావాస కేంద్రాన్ని జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ సందర్శించి, బాధితులకు అందుతున్న సౌకర్యాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సురక్షిత తాగునీరు, ఉచిత భోజన సదుపాయాలను తనిఖీ చేశారు. వైద్య బృందాల ద్వారా బాధితులకు అందిస్తున్న అత్యవసర వైద్య సేవలపై ఆరా తీశారు.తుఫాను ప్రభావిత ప్రాంతాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. పునరావాస కేంద్రాల్లో తాగునీరు, ఆహారం, వైద్య సేవలు సహా అవసరమైన అన్ని సౌకర్యాలను నిరంతరం



అందుబాటులో ఉంచాలని సూచించారు. బాధితుల భద్రత, సంక్షేమానికి అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు

జీఎంసీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్



గుంటూరు,రాజధాని వాయిస్: : ఎన్నికల సంఘం మార్గద ర్శకాల ప్రకారం పారదర్శకంగా కౌంటింగ్ నిర్వహించాలి: జిల్లా ఎన్నికల అధికారి సాయికాంత్ వర్మఆచార్య నాగార్జున విశ్వవిద్యాల యంలో జరుగుతున్న గుంటూరు నగరపాలక సంస్థ (జీఎంసీ) ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సి.యం. సాయికాంత్ వర్మ తనిఖీ చేశారు. కౌంటింగ్ కేంద్రంలో చేపడుతున్న ఏర్పాట్లు, ఓట్ల లెక్కింపు విధానాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియను పూర్తి పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహిం చాలని అధికారులను ఆదేశించారు. కౌంటింగ్ సమయంలో నిబంధనలను కచ్చితంగా పాటించాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు.అనంతరం గుంటూరు నగర పాలక సంస్థ కమిషనర్, ఎన్నికల అధికారి కె. మయూర్ అశోక్ కౌంటింగ్ ప్రక్రియకు సంబంధించి చేపట్టిన ఏర్పాట్లు, నిర్వహణ విధానంపై కలెక్టర్‌కు వివరించారు.

మురసు తుఫానుపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

రాబోయే 24 గంటలు అత్యంత కీలకం.. అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దు: జిల్లా కలెక్టర్ సాయికాంత్ వర్మ

గుంటూరు, రాజధాని వాయిస్:మురసు తుఫాను ప్రభావం తో జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సి.యం. సాయికాంత్ వర్మ విజ్ఞప్తి చేశారు. మంగళవారం పెదకాకాని, ప్రత్తిపాడు మండలాల్లో పర్యటించి వర్షాల ప్రభావం, సహాయక చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే 24 గంటలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితులు ఉంటే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావద్దని సూచించారు. లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను ముందుగానే పునరావాస కేంద్రాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. పునరావాస కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణులు, వృద్ధులకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ అవసరమైన సదుపాయాలు, వైద్య సేవలు అందించాలని స్పష్టం చేశారు.ప్రజలు చెరువులు, వాగులు, వంకలు, నదుల వద్దకు వెళ్లకూడదని, శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసించవద్దని సూచించారు. వర్షాల కారణంగా కూలిన చెట్లు, విద్యుత్ స్తంభాలను తక్షణమే తొలగించి రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలని, విద్యుత్



సరఫరాను వీలైనంత త్వరగా పునరుద్ధరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రకాశం బ్యారేజీ నుంచి వరద నీటిని విడుదల చేసే అవకాశం ఉన్నందున రాబోయే మూడు రోజుల పాటు దిగువ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ సహాయక చర్యలను వేగవంతం చేయాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ వకుల్ జిందాల్

ప్రశాంతంగా కొనసాగుతున్న ఓట్ల లెక్కింపు.. భద్రతా ఏర్పాట్లపై క్షేత్రస్థాయి తనిఖీ

గుంటూరు, రాజధాని వాయిస్:: గుంటూరు జిల్లాలో మున్సి పల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ప్రశాంత వాతావరణంలో కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఐపీఎస్ కౌంటింగ్ కేంద్రాలను సందర్శించి, ఓట్ల లెక్కింపు ప్రక్రియను, భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కౌంటింగ్ కేంద్రాల్లో ఓట్ల లెక్కింపు జరుగుతున్న తీరును, అక్కడి పరిస్థితులను, పోలీసు బందోబస్తును, స్ట్రాంగ్ రూమ్‌ల భద్రతను ఎస్పీ స్వయంగా తనిఖీ చేశారు. విధుల్లో ఉన్న పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరిస్తున్న తీరును పరిశీలించారు. ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొనసాగుతున్న తీరుపై సమీక్షించారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.ప్రస్తుతం ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా కొనసాగుతోందని తెలిపారు.ఈ పర్యటనలో ఎస్పీ వెంట అదనపు ఎస్పీ (పరిపాలన) జీవీ రమణమూర్తి, నార్త్ డీఎస్పీ కె. వెంకటేశ్వర్లు, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ అలహరి శ్రీనివాస్, పెదకాకాని సీఐ నారాయణస్వామి తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు.




తుఫాన్ నేపథ్యంలో ఎస్టీ కాలనీ వాసులకు పునరావాసం



రాజుపాలెం. నవంబర్ 3 రాజధాని వాయిస్: మురస్ తుఫాన్ నేపథ్యంలో భారీ వర్షాలు వలన పల్నాడు జిల్లా, రాజుపాలెం మండలం చౌటపాపాయపాలెం గ్రామంలోని ఎస్టీ జగన్న కాలనీ లోని 12 కుటుంబాలలోని 53 మంది సభ్యులు వారిలో 13 మంది పిల్లలు, 40 పెద్దవారు ఉన్నారు. వీరి అందరిని పునరావాసం కలిపించి, భోజనం, వసతి ఏర్పాట్లు చేసినట్లు రాజుపాలెం తహసీల్దార్ దుర్గేష్ తెలిపారు.

మాచర్ల 25వ వార్డులో టీడీపీ ఘన విజయం

కొమెర లక్ష్మి అఖండ మెజారిటీ (483 ఓట్లు)



మాచర్ల.నవంబర్ 3 రాజధాని వాయిస్ : మాచర్ల పురపాలక సంఘం (మున్సిపాలిటీ) పరిధిలోని 25వ వార్డు ఉప ఎన్నికలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కొమెర లక్ష్మి ఘన విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థిపై 483 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందడంతో టీడీపీ శ్రేణుల్లో సంబరాలు మిన్నంటాయి.ఈ సందర్భంగా కొమెర లక్ష్మి మాట్లాడుతూ, తనను భారీ మెజారిటీతో గెలిపించిన 25వ వార్డు ఓటర్లకు, ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. వార్డు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతామని, వార్డును అన్ని రంగాల్లోనూ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తామని ఆమె స్పష్టం చేశారు. ఈ విజయం పార్టీ శ్రేణుల్లో నూతనో త్సాహాన్ని నింపిందని నాయకులు పేర్కొన్నారు.

తుఫాన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ఎమ్మెల్యే కన్నా లక్ష్మినారాయణ



సత్తెనపల్లి. నవంబరు 3 రాజధాని వాయిస్ : మురసా తుఫాన్ నేపథ్యంలో సత్తెనపల్లి పట్టణంలో నరసరావుపేట రోడ్, మాచర్ల రోడ్డులోని కల్వర్టు పూడికతీత పనులను తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పరిశీలించారు.మురసా తుఫాన్ వల్ల ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని,తూఫాన్ పై అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా అధికారులు సిద్ధంగా ఉండాలని పునరావసర శిబిరాలు సమాచారం ఎప్పటికప్పుడు ప్రజలకు అందించాలని,తుఫాన్ దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్కు అంతరాయం తాగునిటీ సరఫరాకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు.

అభివృద్ధికి పట్టం కట్టారు మంత్రి సవిత



పెనుకొండ/శ్రీసత్యసాయి. నవంబర్ 3రాజధాని వాయిస్ : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలు పట్టం కట్టారని రాష్ట్ర బీసీ, చేనేత శాఖల మంత్రి ఎస్.సవిత అన్నారు. మంగళవారం పెనుకొండ మున్సిపల్ ఎన్నికల విజయం అనంతరం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి, గెలుపొందిన చైర్మన్ త్రివేంద్రమూర్తితో పాటు కౌన్సెలర్లను ఆమె ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా మంత్రి విలేకరులతో మాట్లాడుతూ,చొక్కా మడతపెడతానని మాట్లాడిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను ప్రజలే బ్యాలెట్ ద్వారా మడతపెట్టి పక్కన పడేశారని ఎద్దేవా చేశారు. పెనుకొండ మున్సిపాల్టీతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు సంక్షేమ పథకాలకు జై కొట్టారన్నారు. పెనుకొండలో 23 వార్డులతో పాటు చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకున్నామని, రాబోయే జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లోనూ ఇదే జోరు కొనసాగించి క్లీన్ స్వీప్ చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

చంద్రబాబు దార్శనికతకు ప్రతీక ఎన్నికల ఫలితాలు


- భారీ మెజారిటీలో రాష్ట్ర ప్రథమ స్థాయి రికార్డు సాధించిన సుష్మారెడ్డి
- 100 శాతం స్ట్రైక్ రేట్ తో కౌన్సిలర్ అభ్యర్థుల విజయం
- విజయోత్సవ సంబరాల్లో ఎమ్మెల్యే జూలకంటి





మాచర్ల. నవంబర్ 3 రాజధాని వాయిస్ : చంద్రబాబు కష్టానికి, దార్శనికతకు ప్రతీక స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఉద్ఘాటించారు. మంగళవారం మాచర్ల మున్సిపల్ ఎన్నికల్లో కూటమి సాధించిన సందర్భంగా నిర్వహించిన విజయోత్సవ సంబరాల్లో ఆయన మీడియాతో మాట్లాడారు. ముందుగా మున్సిపల్ ఎన్నికల్లో అఖండ మెజార్టీ సాధించి, రాష్ట్ర స్థాయిలో ప్రథమంగా నిలిచిన కూటమి చైర్మన్ అభ్యర్థి యెనుముల సుష్మాకేశవరెడ్డిని అభినందించి, డిక్లరేషన్ ఫామ్ ను అందజేశారు. భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.గత ఎన్నికల్లో అరాచకం రాజ్యమేలిందని, నేడు రాజ్యాంగబద్ధంగా ప్రజాస్వామ్యం గెలిచిందని చెప్పారు.36 వార్డుల నందు కూటమి అభ్యర్థులు భారీ మెజార్టీతో ఘనవిజయం సాధించారని, ఇది ప్రజా విజయం అని అభివర్ణించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో మున్సిపాలిటీ అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు పరుగులు పెట్టాయని వివరించారు. కూటమి ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి చంద్రబాబుపై ఉన్న అపారమైన నమ్మకాన్ని ఎన్నికల ఫలితాలే తెలిపాయన్నారు. అన్ని వర్గాల వారికి ప్రాధాన్యత ఇచ్చేలా స్థానిక సంస్థల్లో సీట్లు కేటాయింపు విషయంలో టిడిపి రథసారథి, మంత్రి నారా లోకేష్ పాత్ర, మార్కు రాజకీయం స్పష్టంగా కనిపిస్తుందన్నారు. వందల కోట్లతో మున్సిపాలిటీలో చేసిన అభివృద్ధి పనులే, కూటమి కౌన్సిలర్ అభ్యర్థులకు స్పష్టమైన ఆధిక్యాన్ని అందించిందని వెల్లడించారు. నాలుగు దశాబ్దాల మాచర్ల మున్సిపాలిటీ చరిత్రలో ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించిన ఎన్నికల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా 100% స్ట్రైక్ రేటుతో భారీ విజయం సాధించిన కూటమి కౌన్సిలర్ అభ్యర్థులను, 23,337 ఓట్లతో అఖండ మెజారిటీ సాధించిన చైర్పర్సన్ యెనుముల సుష్మా కేశవరెడ్డిని ఆయన అభినందించారు.ఈ సందర్భంగా ఓట్లేసి గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో కష్టించి, అభ్యర్థుల గెలుపుకు దోహదం చేసిన కూటమి పార్టీల శ్రేణులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏపీ పుర పోరు: కార్పొరేషన్లు, మున్సిపాలిటీలపై కూటమి జెండాల రెపరెపలు



అమరావతి, రాజధాని వాయిస్: ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ కూటమి పురపాలక ఎన్నికల్లో ప్రభంజనం సృష్టించింది. దాదాపు అన్ని పట్టణ స్థానిక సంస్థలను కైవసం చేసుకుని క్లీన్ స్వీప్ చేసింది. మంగళవారం రాత్రి వెలువడిన ఫలితాలు, ఓట్ల లెక్కింపు సరళిని బట్టి తెలుగుదేశం పార్టీ (టీడీపీ), దాని మిత్రపక్షాలైన జనసేన, బీజేపీ దాదాపు అన్ని చోట్లా విజయ దుందుభి మోగించాయి.

మంగళవారం ఉదయం 8 గంటలకు రాష్ట్రవ్యాప్తంగా 138 కేంద్రాల్లో ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది. ఫలితాలు వెలువడుతున్న కొద్దీ ఎన్డీఏ కూటమి అభ్యర్థులు స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శించారు. రాష్ట్రంలోని 7 మున్సిపల్ కార్పొరేషన్లలో మేయర్ పీఠాలను కూటమి కైవసం చేసుకోగా, మరో 5 కార్పొరేషన్లలో ఆధిక్యంలో నిలిచింది. వైసీపీ కేవలం ఒక చోట మాత్రమే ఆధిక్యం కనబరిచింది. ఇక రాష్ట్రవ్యాప్తంగా 79 మున్సిపాలిటీలు/నగర పంచాయతీలకు గాను సుమారు 90% స్థానాలను కూటమి పార్టీలు కైవసం చేసుకున్నాయి. వైసీపీ కేవలం నందికొట్కూరు మున్సిపాలిటీలో మాత్రమే గెలిచి ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది.

ఆదివారం (నవంబరు 1) నాడు 13 మున్సిపల్ కార్పొరేషన్లు, 79 మున్సిపాలిటీలు, నగర పంచాయతీలకు పోలింగ్ జరిగింది. రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకారం, మొత్తం 62.16 శాతం పోలింగ్ నమోదైంది. 96,89,061 మంది ఓటర్లకు గాను 60,22,411 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ప్రధాన నగరాల్లోనూ కూటమి విజయకేతనం

రాష్ట్రంలోనే అతిపెద్ద కార్పొరేషన్ అయిన గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా టీడీపీకి చెందిన ముక్కా శ్రావణి ఎన్నికయ్యారు. పుణ్యక్షేత్రం తిరుపతి మేయర్‌గా టీడీపీ అభ్యర్థి ఎం. శ్రీనివాస్ ప్రసాద్, గుంటూరు మేయర్‌గా కే. లక్ష్మీ అపర్ణ విజయం సాధించారు. చిత్తూరు కార్పొరేషన్ మేయర్‌గా టీడీపీకి చెందిన కే. హేమలత గెలుపొందారు. మచిలీపట్నం మేయర్‌గా షేక్ అబ్దుల్లా అబిదా (టీడీపీ), కర్నూలు మేయర్‌గా విజయ ప్రత్యూష (టీడీపీ) ఎన్నికయ్యారు.

పశ్చిమగోదావరి జిల్లాలోని ఏలూరు కార్పొరేషన్ మేయర్ స్థానాన్ని జనసేన అభ్యర్థి రెడ్డి అప్పలనాయుడు కైవసం చేసుకున్నారు. మరో 17 మున్సిపాలిటీలు, నగర పంచాయతీల చైర్‌పర్సన్ పదవులు ఏకగ్రీవమయ్యాయి. 8 మున్సిపాలిటీలలో చైర్‌పర్సన్‌తో పాటు వార్డు సభ్యులు కూడా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సీట్ల పంపకంలో భాగంగా 10 కార్పొరేషన్లలో టీడీపీ, రెండింట జనసేన, ఒకచోట బీజేపీ మేయర్ పదవులకు పోటీ చేశాయి. ఈ ఎన్నికల్లో వైసీపీ అధినేత జగన్ కంచుకోట అయిన పులివెందులలో టీడీపీ చారిత్రక విజయం సాధించడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు సొంత నియోజకవర్గం కుప్పంలో టీడీపీ అన్ని 32 వార్డులను గెలుచుకుని క్లీన్ స్వీప్ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 79 మున్సిపాలిటీలు/నగర పంచాయతీలకు గాను సుమారు 90% స్థానాలను కూటమి పార్టీలు కైవసం చేసుకున్నాయి. టీడీపీ 50కి పైగా, జనసేన 15కి పైగా చోట్ల గెలుపొందాయి. వైఎస్సార్‌సీపీ కేవలం నందికొట్కూరు మున్సిపాలిటీలో మాత్రమే గెలిచి ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది.

ఫలితాలపై నేతల స్పందన

ఈ ఫలితాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందిస్తూ, ఇది అభివృద్ధి, సంక్షేమ రాజకీయాలకు ప్రజలు ఇచ్చిన తీర్పు అని అన్నారు. 2024 ఎన్నికల తర్వాత కూడా వైసీపీ పాఠాలు నేర్చుకోలేదని విమర్శించారు. మరోవైపు, జగన్ స్పందిస్తూ, ఇది ఎన్నిక కాదని, అధికార బలంతో జరిగిన ఎంపిక అని ఆరోపించారు. పోలీసులు, ఎన్నికల సంఘం ఏకపక్షంగా వ్యవహరించాయని, పులివెందులలో రీపోల్ నిర్వహించాలని డిమాండ్ చేశారు.

మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై మంత్రి, టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ స్పందించారు. “ఈ తీర్పు సంబరాలకు కాదు, సేవ చేయడానికి ప్రజలు ఇచ్చిన ఆదేశం. గత రెండున్నరేళ్ల సుపరిపాలనకు ప్రజలు ఇచ్చిన ఆశీర్వాదంగా మేము దీనిని వినయంగా స్వీకరిస్తున్నాము. విజయం సాధించిన టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థులందరికీ అభినందనలు. మూడు పార్టీల నాయకులు, కార్యకర్తల సమష్టి కృషికి ధన్యవాదాలు. ఇక మా ఏకైక దృష్టి పార్టీలకు అతీతంగా ప్రతి పౌరుడికి సేవ చేయడమే. అహంకారానికి తావులేదు. ప్రజలు మాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే మా నిజమైన బాధ్యత, వారి ఆకాంక్షలను నెరవేర్చడానికి గతంలో కంటే కష్టపడి పనిచేస్తాం” అని ఆయన ‘ఎక్స్’లో పోస్ట్ చేశారు.

మరోవైపు, వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ ఈ ఫలితాలపై తీవ్ర ఆరోపణలు చేశారు. మున్సిపల్ ఎన్నికల ప్రతి దశలోనూ కూటమి రిగ్గింగ్‌కు పాల్పడిందని ఆయన ఆరోపించారు. కూటమి అక్రమాలకు పోలీసులు, రాష్ట్ర ఎన్నికల సంఘం కూడా సహకరించాయని విమర్శించారు.

వాగు ఉధృతిలో చిక్కుకున్న 12 మందికి ప్రాణరక్షణ

గుంటూరు, రాజధాని వాయిస్:మురసు తుఫాను ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహి స్తున్న నేపథ్యంలో ఫిరంగిపురం పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించి వాగులో చిక్కుకున్న 12 మందిని సురక్షితంగా రక్షించారు.ఫిరంగిపురం మండల పరిధిలోని ఫిరంగిపురం నుంచి 113 తాళ్లూరు వెళ్లే రహదారిలో, ఫిరంగిపురానికి సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో ఈ ఘటన చోటుచేసుకుంది. పొలాల నుంచి భారీగా వర్షపు నీరు ప్రవహించడంతో వాగు ఉధృతంగా మారింది. ఆ సమయంలో ఆటోలు, కారులో ప్రయాణిస్తున్న మొత్తం 12 మంది వాగు మధ్యలో చిక్కుకుపోయారు. నీటి ప్రవాహం అధికంగా ఉండటంతో ముందుకు వెళ్లలేక, వెనక్కి తిరిగి రాలేక సుమారు గంటన్నర పాటు ప్రాణభయంతో అక్కడే ఉండిపోయారు. సమాచా రం అందుకున్న వెంటనే ఫిరంగిపురం సీఐ భుజంగరావు పోలీసు సిబ్బందితో పాటు అగ్నిమాపక సిబ్బందిని తీసుకుని సంఘటనా స్థలానికి చేరుకున్నారు. వెంటనే రక్షణ చర్యలు చేపట్టి, సహాయక పరికరాల సహాయంతో వాగులో చిక్కుకున్న వారిని మూడు విడతలుగా ఒడ్డుకు చేర్చారు. మొదటి విడతలో ముగ్గురిని, రెండో విడతలో ఆరుగురిని, చివరి విడతలో మరో ముగ్గురిని సురక్షితంగా రక్షించారు.పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సమయస్ఫూర్తి, సమన్వయంతో చేపట్టిన సహాయక చర్యల వల్ల మొత్తం 12 మంది ఎలాంటి ప్రాణనష్టం లేకుండా బయటపడ్డారు.

మాచర్ల 5వ వార్డులో జనసేన ఘన విజయం



మాచర్ల.నవంబర్ 3రాజధాని వాయిస్ :మాచర్ల పురపాలక సంఘం ఎన్నికల్లో 5వ వార్డు జనసేన అభ్యర్థి నక్షత్ర ప్రసాద్ భారీ మెజారిటీతో కౌన్సిలర్‌గా ఘన విజయం సాధించా రు. సోమవారం వెలువడిన ఫలితాల ప్రకారం, ఈ వార్డులో పోలైన మొత్తం 1001 ఓట్లలో నక్షత్ర ప్రసాద్‌కు 775 ఓట్లు లభిం చాయి. ప్రత్యర్థుల కంటే 615 ఓట్ల ఆధిక్యతతో ఘన విజయం సాధిం చడంతో జనసేన శ్రేణులు పట్టణంలో సంబరాలు జరుపుకున్నాయి.

చిలకలూరిపేటలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు

మాజీ మంత్రి విడదల రజిని



చిలకలూరిపేట.నవంబర్ 3 రాజధాని వాయిస్ : మున్సిపల్ ఎన్నికల సందర్భంగా చిలకలూరిపేటలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు రిగ్గింగ్‌లు, దౌర్జన్యాలకు పాల్పడి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశాయని మాజీ మంత్రి విడదల రజిని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సోమవారం ఆమె మీడియా ప్రకటన ద్వారా స్థానిక టీడీపీ విధానాలను తీవ్రంగా ఖండించారు. ఎన్నికల రోజు బూత్‌ల ఆక్రమణలు, దొంగ ఓట్లతో చెలరేగిన టీడీపీ నాయకులు, కౌంటింగ్ రోజు కూడా కౌంటింగ్ ఏజెంట్లపై దాడులు చేస్తూ తమ హింసా రాజకీయాలను కొనసాగించారని ఆరోపించారు.స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అనుచరులు కౌంటింగ్ కేంద్రాల వద్ద వైఎస్సార్‌సీపీ ఏజెంట్లను అడ్డుకుని భయభ్రాంతులకు గురిచేశారని విమర్శించారు. ప్రజల విశ్వాసాన్ని గెలుచుకోవాల్సింది పోయి, బెదిరింపులు, దాడుల ద్వారా గెలవాలనుకోవడం అధికార అహంకారానికి నిదర్శనమన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లో జరిగిన దౌర్జన్యాలపై ఎన్నికల అధికారులు తక్షణమే స్పందించి, బాధ్యులపై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విడదల రజిని డిమాండ్ చేశారు.

వినుకొండలో మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్ట భద్రత

లయోలా హైస్కూల్‌లో ఓట్ల లెక్కింపు ప్రక్రియ, పోలీసు బందోబస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా ఎస్పీ జగదీష్ ఆదహళ్లి

వినుకొండ, నవంబర్ 3 : మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు పోలీసు శాఖ పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. ఇందులో భాగంగా వినుకొండ పట్టణంలోని లయోలా హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని జిల్లా ఎస్పీ శ్రీ జగదీష్ ఆదహళ్లి, ఐపీఎస్ క్షేత్రస్థాయిలో సందర్శించి భద్రతా ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించారు.కౌంటింగ్ కేంద్రంలో కొనసాగుతున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియను పరిశీలించడంతో పాటు, అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బందికి కల్పించిన భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. కౌంటింగ్ కేంద్రం పరిసరాల్లో పోలీసుల అప్రమత్తత, బందోబస్తు నిర్వహణ, విధుల కేటాయింపు తదితర అంశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తయ్యే వరకు పోలీసు అధికారులు, సిబ్బంది అత్యంత అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. విధుల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకుండా బాధ్యతా యుతంగా వ్యవహరించాలని సూచించారు. కౌంటింగ్ కేంద్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా నిరంతరం నిఘా ఉంచాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకు ండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసే వరకు పోలీసు సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని, ఉన్నతాధికారుల ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలని సూచించారు. ప్రజలకు, ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన భద్రతా చర్యలు కొనసాగించాలని జిల్లా ఎస్పీ పోలీసు అధికారులకు దిశానిర్దేశం చేశారు.మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా, ప్రశాంతంగా పూర్తయ్యేలా పోలీసు శాఖ నిరంతరం అప్రమత్తంగా వ్యవహరిస్తోందని ఈ పర్యటన ద్వారా స్పష్టం చేశారు.

PRINTED, PUBLISHED AND OWNED BY PAGALA PURNA CHANDRA RAO. MUTUKURU (POST) DURGI MANDAL MACHERLA CONSTITUENCY. PALNADU DISTRICT.AP.DOOR N0 0-004 PINCODE 522612 PHONE NUMBER 9030343195. PRINTED AT SRI KANAKA BHARGAV OFF-SET PRINTERS. MAIN ROAD ANJANEYA COLONY REDDYPALEM GUNTUR 522009 ANDHRA PRADESH . EDITOR :PAGALA PURNA CHANDRA RAO
RNI NO :APTEL/2023/90201PHONE NUMBER : 9030343195.EMAIL. rajadhanivoicedaily@gmail.com